మంత్రి వివేక్‌వెంకటస్వామికి ఘన సన్మారం

మంత్రిని కలిసిన శివప్ప

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి:
సిద్దిపేట జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర కార్మిక, భూగర్భ గనులశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామిని ఆదివారం సిద్దిపేటలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరకుల్ల శివప్ప మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కారించారు. పేదల కోసం కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూస్తూ పార్టీని నియోజకవర్గంలో మరింతబలోపేతం చేయాలని మంత్రి వివేక్‌వెంకటస్వామి సూచించారని శివప్ప తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను రెపరెపలాడించడానికి పార్టీ శ్రేణులను సిద్ధం చేయాలని సూచించారని తెలిపారు.

ఏడుపాయలలో భక్తులు సందడి...

పాపన్నపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:
పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం కుంకుమార్చనలు బోనాలు సమర్పించారు. భక్తులకు ఇబ్బందులు ఎదురకుండా ఆలయ సిబ్బంది తగినఏర్పాట్లు చేశారు. పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు చర్యలు చేపట్టారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్డీఓ...

మెదక్ ఆర్డీవో రమాదేవి ఆదివారం కుటుంబ సమేతంగా దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఇందులో భాగంగా ఆర్డీవో కుటుంబ సభ్యులు అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు

మాట్లాడుతున్న జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్

అక్రమంగా తిన్న గొర్రెల డబ్బులను కక్కించాలి

జిఎంపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
గత ప్రభుత్వ హయాంలో గొల్ల కురుమల సంక్షేమానికి ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీపథకంలో అక్రమంగా తిన్న గొర్రెల డబ్బును కక్కించాలని గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జిఎంపిఎస్ మూడో జిల్లా మహాసభ ఆదివారం జిల్లా కార్యదర్శి అలేటీ యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం గొల్ల కురుమలను కోటేశ్వరులను చేస్తామని ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ పథకంలో గొల్ల కురుమలకంటే ఎక్కువగా కొంత మంది పశుసంవర్ధకశాఖ అధికారులు, దళారులు లాభపడ్డారని తెలిపారు. అవినీతిని అరికట్టాలని పలు మార్లు సంఘం ఆధ్వర్యంలో విన్నవించిన పట్టించుకోలేదన్నారు. గతంలో ఎసిబి విచారణలో రూ.700 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రకటించగా ప్రస్తుతం ఈడీ వెయ్యి కోట్ల అవినీతి జరిగినట్లు ప్రకటించిందన్నారు. ఈ కేసుల విచారణ మరింత వేగవంతం చేసి అన్ని జిల్లా, మండల స్థాయిలో వివరాలు రాబట్టాలన్నారు. సమగ్ర విచారణ జరిపితే మరిన్ని కోట్ల అవినీతి బయటపడే అవకాశం ఉందన్నారు. అధికారులు, దళారులు గొల్ల కురుమల డబ్బులను పందికొక్కుల్లా మెక్కారని ఆ అవినీతి డబ్బును వెంటనే కక్కించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెల పంపిణీ అవినీతిని సాకుగా తీసుకొని కాంగ్రెస్ సర్కారు పథకాన్ని నిలిపివేయడం సరికాదన్నారు. 50 ఏళ్లు నిండిన గొర్రెల పెంపకందార్లకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. కాకతీయ యూనివర్శిటీ ప్రొఫెసర్ గడ్డం కృష్ణ తదితరులు మాట్లాడారు. మహాసభలో సంఘం ప్రతినిధులు ఎగుర్ల ఎల్లయ్య, బైతి శేఖర్, దాసరి కనకయ్య, బర్మ కొమురయ్య, ఈరు లింగయ్య, బెడిదే బాలమల్లు, బెడిదే కొమురయ్య, వాసూరి స్వామి, అలేటి అంజనేయులు, వెల్పుల రాజు, ఇరుమల కుమార్, అల్ద శ్రీకాంత్, ప్రశాంత్, సత్తయ్య, కనకయ్య, గొల్ల కురుమలు పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు మానుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

హత్నూర, ఆగస్టు 3, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీకి వస్తున్నా ఆదరణ చూసి ఓర్వలేకే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి, వారి నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హకీమ్ ఆరోపించారు. ఆదివారం హత్నూరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు కర్రె కృష్ణ, డిసిసి మాజీ అధ్యక్షురాలు సుజాత, ఇతర పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటం చించేసేవిధంగా పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి ఉసిగొల్పారని ఆయన ఆరోపించారు. పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేని, డబల్ బెడ్ రూమ్‌లంటూ కాలం గడిపిందని, ఇంటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి వంటి చాలా హామీలు విస్మరించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలల లోపలనే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కొత్త రేషన్‌కార్డులు ఇతర అభివృద్ధి సంక్షేమాలుచేపడుతూ ప్రజా సంక్షేమం కొరకు పాటుపడుతుంటే, బి ఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని వాటిని మానుకోవాలని ఆయన హితువు పలికారు. పీసీసీ మాజీ అధ్యక్షురాలు దానం పల్లి సుజాత సత్యం మాట్లాడుతూ సునీతా రెడ్డికి రాజకీయ బిక్షం పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, ఆ విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు. సీఎం చిత్రపటం చించేసే విధంగా ఎమ్మెల్యే ప్రోత్సహించడం ఆమె స్థాయికి తగదని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రె కృష్ణ మాట్లాడుతూ సీఎం చిత్రపటం చించేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వీరస్వామి గౌడ్ నల్లోల్లా పెంటయ్య, అబ్దుల్ ఖదీర్ , చార్ల మణిదీప్, పెంటేష్, సాదిక్ అలీ, వల్లి గారి సాయికుమార్, పొట్లగళ్ల రాములు వల్లిగారి లక్ష్మీనారాయణ, దండు సదాశివుడు, నర్సింలు పాల్గొన్నారు.

అన్ని బంధాలకన్నా గొప్ప బంధం స్నేహం

మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 3, ప్రభాతవార్త : అన్ని బంధలకన్నా గొప్ప బంధం స్నేహమని మాజీ ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ నేత ఫారూఖ్‌హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ధనిక చూడనది..కుల మత భేదం లేనిది బంధుత్వం కన్నా గొప్పది స్నేహం ఒక్కటేనన్నారు. స్నేహితులు ఒకరికొకరు తోడుగా ఉంటారని..కష్టాసుఖాల్లో పాలుపంచుకునే నిజమైన స్నేహం ఎప్పటికి నిలిచి ఉంటూ జీవితానికి వెలుగునిస్తుందన్నారు. బిఆర్ఎస్ మైనార్టీసెల్ రాష్ట్ర నాయకులు నెలిమల్లి సికెందర్, కాచం కాశీనాథ్, బైరి నర్సింలు,కుమార్, రమేష్, కుంకమ్మ శ్రీనివాస్(ఉప్పల) మాట్లాడారు.అనంతరం స్నేహితుల దినోత్సవం సందర్భంగా 50 ఏళ్ల స్నేహితులను మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ పూలమాలలు,శాలువాలతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో ఆకుల కిష్టయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫారూఖ్ హుస్సేన్

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన ఘనత కెసిఆర్‌దే

*** కాళేశ్వరం నిర్మించింది కమీషన్ల కోసమే * పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం * కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

గజ్వేల్/మర్కుక్/వర్గల్/జగదేవ్‌పూర్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల ఊబిలోకి నెట్టిందని, రూ.8 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఘనుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన మరియు బొగ్గు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి విమర్శించారు. ఆదివారం గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్‌తో పాటు మర్కుక్, జగదేవ్ పూర్, వర్గల్ మండలాల్లో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా మండలకేంద్రాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు కమీషన్ల కోసమే నిర్మించారని, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 36వేల కోట్లతో ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మించగా ఆ ప్రాజెక్టు పేరు చెప్పి రీడిజైనింగ్‌తో లక్ష కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మిస్తే అది కుంగిపోతుందన్నారు. గతంలో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మల్లన్నసాగర్‌కు నీళ్లు తీసుకురావచ్చని, అలా తెస్తే 17 లక్షల ఎకరాలకు నీరు అందేదన్నారు. కాళేశ్వరం అవినీతిపై జస్టిస్ ఘోష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నివేదిక అందించారని, ఆ నివేదికపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా సైతం ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే నిరుపేద కుటుంబాలకు అర్హులైన అందరికీ రేషన్ కార్డులు మంజూరు, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్‌తో పాటు పేద ప్రజలు కడుపు నిండా తృప్తిగా తినాలన్న ఉద్దేశంతో రూ.12వేల కోట్లతో సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నామన్నారు. గజ్వేల్ మండల పరిధిలో 329 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా 11 వేల మంది పేర్లను రేషన్ కార్డుల్లో నమోదు చేయడం జరిగిందన్నారు. మర్కుక్ మండలంలో 92 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయగా పాత రేషన్ కార్డుల్లో 1018 మందిని చేర్చడం జరిగిందన్నారు. అలాగే పలు మండలాల్లో నూతన రేషన్ కార్డులను అందించడం జరిగిందన్నారు. రేషన్ కార్డుల ద్వారా అనేక పథకాలు వర్తిస్తాయని, లబ్ధిదారులు ఉపయోగించుకోవాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకు పెంచి నిరుపేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర వైద్య సేవలకుగానూ ఎల్‌ఓసి ఇస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు మంచి విద్య అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 10వేల టీచర్ల పోస్టులను భర్తీచేశామన్నారు. 36 కోట్ల రూపాయలతో జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచామన్నారు. పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గతంలో కంటే ఎక్కువగా ఉన్నారని, అందుకు నిదర్శనమే ఈ ప్రభుత్వం విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత అన్నారు. 12 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ పేరుతో ఇండ్లను పేద ప్రజలకు అందించామని, అదే బాటలో మరోసారి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారందరికీ ఇల్లు నిర్మించుకునేలా నిధులు విడుదల చేశామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 12వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, సుమారు 2 వేల ఇండ్లకు లక్షరూపాయల చొప్పున బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. ఇల్లు కట్టుకునే స్థోమత లేనివారికి ముందస్తుగా లక్ష రూపాయల రుణంను స్వయం సహాయక సంఘాల ద్వారా అందిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఇల్లు మంజూరు కాని వారు నిరుత్సాహపడవద్దని, రెండవ విడతలో మంజూరు చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు లబ్ధి జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 3967 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయగా వాటిలో 13389 మంది సభ్యులకు లబ్ధిచేకూరుతుందన్నారు. నియోజకవర్గంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకొని గృహప్రవేశాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, స్థానిక ఆర్డీవో చంద్రకళతో పాటు గజ్వేల్, వంటిమామిడి, కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్లు వంటేరు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పోరేషన్ చైర్మన్లు భూంరెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, వివిధ మండలాలకు చెందిన తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారురాలికి నూతన రేషన్‌కార్డును అందజేస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

మంత్రి సమక్షంలో ఇరు వర్గాల తోపులాట

మాట్లాడుతున్న మల్లారెడ్డి, నాయిని యాదగిరి

గజ్వేల్‌లో హోరా హోరీ వర్గ పోరు

మంత్రి సమక్షంలోనే తోపులాట
పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఘర్షణ

గజ్వేల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): సాక్షాత్తు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ వివేక్ వెంకటస్వామి గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగింది. ఇదిలా వుండగా గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రెండు వర్గాలుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చీలిపోయి ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వారు మల్కాజిగిరి మాజీఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు మధ్యవర్తిత్వం వహించి ఇరు వర్గాలకు నచ్చజెప్పాలని సూచించడంతో ఆయన ఇరువర్గాలను పిలిపించుకొని ఓ దేవాలయం వద్ద ఇరు వర్గాలు కలిసి ఉండి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని తెలపడంతో ఇరువర్గాల వారు కలిసి ఉంటామని తెలిపారు. మరోసారి ఇరు వర్గాలు హోరా హోరీ పోరుగా సాక్షాత్తు మంత్రి వివేక్ వెంకటస్వామి ముందర తోపులాడుకున్నారు.

మంత్రి సమక్షంలో దాడి జరగడం బాధాకరం

మంత్రి వివేక్ వెంకటస్వామి ఎదురుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి, వారి అనుచరులు తమపై దాడి చేయడం బాధాకరమని ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ విజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్‌పల్లి వద్ద ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రేషన్‌కార్డుల పంపిణీలో పాల్గొనడానికివచ్చిన మాపై నర్సారెడ్డి వర్గీయులు ఒకేసారి మీదపడి విచక్షణా రహితంగా కొట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం మేము పనిచేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ వెంటే ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేశామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమం చేపట్టినా మేము ముందు వరుసలో ఉన్నామని, నర్సారెడ్డి గ్రూపు రాజకీయాలకు తెరలేపి పార్టీలో మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం నర్సారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నర్సారెడ్డితో పాటు వారి అనుచరులు తమపై దాడి చేసినందుకు గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సైతం అనుచరులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఏదిఏమైనా మంత్రి సమక్షంలో కాంగ్రెస్ నాయకులు ఇరు వర్గాలు దాడికి దిగడంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు సోషల్ మీడియా వేదికగా పలు గ్రూపులలో వైరల్ చేస్తున్నారు.

బొంతపల్లి వీరభద్రేశ్వర ఆలయానికి పాదయాత్ర

రామచంద్రాపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త: లోక కళ్యాణార్థం బొంతపల్లి గ్రామంలోని వీరభద్రేశ్వరస్వామి దేవాలయానికి ఆదివారం భక్తులు పాదయత్రగా బయలుదేరారు. పటాన్‌చెరులోని ఉమా మహేశ్వరస్వామి ఆలయం నుంచి ఆదివారం 18వ మారు వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో భక్తులు పాదయత్రగా బయలుదేరారు. పాదయాత్రను నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, కార్పొరేటర్ మెట్టుకుమార్‌యాదవ్ ప్రారంభించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మహాపాదయాత్రను నిర్వహిస్తున్నామని, సామాజిక ఐక్యతను భక్తిభావాన్ని పెంపొందేందుకు పాదయాత్రలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ బాధ్యులు పోచారం అశోక్, సుధాకర్, చంద్రశేఖర్, బస్వరాజ్, విజయ్, శ్రీధర్ పాల్గొన్నారు.

బోనం ఎత్తుకున్న పద్మాదేవేందర్‌రెడ్డి, పాల్గొన్న సునీతారెడ్డి తదితరులు

మహంకాళి ఆలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

వెల్దుర్తి, ఆగస్టు 3, ప్రభాతవార్త: మండలంలోని మన్య జలాల్పూర్ గ్రామ శివారులో వెలసిన శ్రీమహంకాళి ఆలయంలో ఆదివారం శ్రావణ మాసం సందర్భంగా బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. ముందుగా హోమం నిర్వహించి కాళీమాతకు ఘనంగా అభిషేకాలను నిర్వహించారు. అనంతరం జరిగిన బోనాల ఉత్సవంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి పాల్గొని నెత్తిన బోనాన్ని ఎత్తి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, మాజీ జెడ్పిటిసి రమేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి. సత్యనారాయణ. శ్రీనివాస్‌రెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు. అలాగే టిపిసిసికార్యదర్శి రాజిరెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ సిహెచ్ సుహాసినిరెడ్డి పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరామి రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక : ఎమ్మెల్యే

రామచంద్రాపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త: బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో కొలువున్న శ్రీపోచమ్మ, శ్రీఎల్లమ్మ తల్లులకు ఆదివారం బోనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయాల్లో పూజలు నిర్వహించారు.ప్రజలు సుఖసంతోషాలతో తులతూగుతూ ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు ఎమ్మెల్యే వివరించారు.కార్యక్రమంలో నాయకులు ఐలేష్, నర్సింహా, రవీందర్‌రెడ్డి, సామ్యూల్, వినయ్ పాల్గొన్నారు.


బోనాల ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

◆ సైకిల్‌పై కలెక్టర్ 20 కిలోమీటర్ల ప్రయాణం ◆ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలు...

రామాయంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:
ప్రజలు వ్యక్తిగత, శారీరక, పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలనీ, ఈ విషయంలో వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం అప్రమత్తంగా ఉందనీ కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఇప్పటివరకు జిల్లాలో మలేరియా కేసులు నమోదు కాలేదన్నారు. మెరుగైన వైద్య సేవలే లక్ష్యంగా ఆకస్మిక సందర్శనలు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. సైకిల్ పై 20కిలోమీటర్ల ప్రయాణించి రామాయంపేట ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎలా వెళ్లామనేది కాదు... క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయా, లేదా అనేది లక్ష్యం అన్నారు. విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిలవ లేకుండా చూసుకున్నట్లయితే వ్యాధులు దరి చేరకుండా మంచి ఆరోగ్యం మన సొంతమవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ దంపతులు సైకిల్‌పై 20 కిలోమీటర్ల ప్రయాణం చేసి రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యాచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్ట పర్యవేక్షణకు కలెక్టర్ కార్యాలయంలో సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టమన్నారు, వైద్యాధికారులు సిబ్బంది అందరూ కూడా సెలవు రోజుల్లో కూడా అందుబాటులో ఉంటూ వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మలేరియా కేసులు నమోదు కాలేదని, తక్కువ మొత్తంలో నమోదైన డెంగ్యూ, ప్రమాద సాయి కేసులు ఎక్కడ లేవన్నారు, ప్రజలను రక్షించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీళ్లు నిలువ లేకుండా చూసుకుంటున్నట్లయితే ప్రజలు సురక్షితంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చు అన్నారు రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్ల తక్కువ మొత్తంలో ప్రసవాలు జరుగుతున్నాయని గుర్తించడం జరిగిందని తొందర్లోనే గైనకాలజిస్ట్ పోస్టును నింపి అధిక మొత్తంలో ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంట

13న మహాగర్జనకు తరలిరండి

నిజాంపేట్, ఆగస్టు 3, ప్రభాతవార్త : ఈనెల 13న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో విహెచ్పిఎస్, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జరుగు మహాగర్జనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, కోఇంచార్జ్ మునిరాతి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, వృద్ధులు, వితంతువులు ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం తలపెట్టామన్నారు. శనివారం బాచుపల్లి సాయినగర్‌లో మేడ సంజీవ మాదిగ అధ్వారంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇతర ఆసరా పెన్షన్ దారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బాలనగర్ మండల్ ఇంచార్జ్ రాసమల్ల యాదగిరి మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి కూకట్పల్లి మండల్ ఇంచార్జ్ సిల్వర్ శ్రీనివాస్ మాదిగ, భారాస, ఎన్ఎమ్‌సి ఆర్గనైజింగ్ సెక్రటరీ సంబశివా రెడ్డి, డేవిడ్, వెంకటయ్య, కృష్ణయ్య, రాజవర్ధన్ రెడ్డి, యూసఫ్, మణెమ్మ, ఎల్లమ్మ, లక్ష్మి, సోమయ్య, సుబ్బారాయుడు, రామయ్య వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న నాయకులు

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

కూన శ్రీశైలం గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

జీడిమెట్ల, ఆగస్ట్ 3, ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి ఎండమూరి ఎంగ్రీనరీ వెల్ఫేర్ అసోసియేషన్, దేవభూమి నగర్, పిపి నగర్, చిత్తర్మ దేవి నగర్, నిజాంపేట్‌లోని పలు కాలనీవాసులు డ్రైనేజీ, రోడ్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇక్కడి సమస్యను అతిత్వరగా పరిష్కరించటానికి కృషి చేస్తానని శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయ కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంక్షేమా సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

రోగుల బంధువులకు నిత్యం అల్పాహారం

అన్నదానం చేస్తున్న దృశ్యం

జీడిమెట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త : దూర ప్రాంతాల నుండి హాస్పటల్లో చికిత్స పొందుతున్న రోగుల యోగక్షేమాలు చూసేందుకు వస్తున్న బంధువులకు నిత్యం అల్పాహారం అందిస్తున్న లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని పర్యావరణ ప్రేమికులు కోలా రవీందర్ ముదిరాజ్ అన్నారు. సూరారంలోని నారాయణ హృదయాలయ, మల్లారెడ్డి హాస్పిటల్ ముందు నిత్యం అల్పాహారం అందిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు 8 గంటల నుంచి 8:30 లోపు అల్పాహారాన్ని అందిస్తున్నారని తెలిపారు.

కిడ్నాపర్ల చెర నుంచి బాలికకు విముక్తి

కొంపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త : కిడ్నాప్‌కు గురైన ఒడిస్సా బాలికను బాచుపల్లి పోలీసులు గుర్తించి ఆమెను కిడ్నాపర్ల నుండి కాపాడారు. శనివారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో ఒడిస్సా రాష్ట్రం కటక్‌లో గల సౌత్ ఆసియా ఉమెన్ ఫౌండేషన్ ప్రోగ్రాం ఆఫీసర్ తన్వి సింగ్ ఫోన్ ద్వారా బాచుపల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ సి.సతీష్ కుమార్‌కు బాలిక కిడ్నాప్ విషయమై సమాచారం అందింది. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్‌లో బాలికను బంధించి ఉంచినట్లు ఫిర్యాదు వచ్చింది. దీంతో బాచుపల్లి పోలీసులు తమ పరిచయాలను, స్థానిక ప్రజల మద్దతును పొంది ఇందిరా గాంధీ నగర్‌లోని అనుమానిత ఇళ్లల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి ఎట్టకేలకు బాలికను గుర్తించి, ఆమెను కాపాడారు. పోలీసులకు బాలిక ఫోటో, ఫోన్ నెంబర్ మాత్రమే పోలీసులకు అందింది. దీని ఆధారంగా పోలీసులు రాత్రి వేళల్లో విస్తృతమైన గాలింపులు చేపట్టి బాలికను కాపాడారు. బాలిక తల్లిదండ్రులకు, ఒడిస్సా పోలీసులకు అప్పగించే వరకు బాలికను సురక్షిత కస్టడీ కోసం సూరారంలోని బాలికల సఖి కేంద్రానికి తరలించినట్లు బాచుపల్లి ఎస్ హెచ్ ఓ సతీష్ కుమార్ తెలిపారు.

ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సినీ ప్లానెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్వేతా శుభం అపార్ట్మెంట్స్ ముఖద్వారంను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం శుభసూచకంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చెట్టును నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సదుపాయాలను కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్వేతా శుభం సొసైటీ చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుమన్ గార్లపాటి, కోశాధికారి శివారెడ్డి, డైరెక్టర్లు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

దుండిగల్, ఆగస్టు 3 ప్రభాతవార్త: దుండిగల్ పురపాలిక పరిధి భౌరంపేట ఇందిరమ్మకాలనీలోని నాగుల ఎల్లమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస బోనాల పండుగ వేడుకల్లో మేడ్చల్‌జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈసందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ బోనాల వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, నాయకులు మురళీయాదవ్, బుచ్చిరెడ్డి, దర్శన్‌రెడ్డి, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

అవయవదానంపై అవగాహన రన్

విజేతలకు మెడల్స్ అందించిన ఎంపీ ఈటెల

బేగంపేట ఆగస్టు 3.ప్రభాతవార్త : ప్రపంచ అవయవదానం దినోత్సవాన్ని పురస్కరించుకొని అవయదానం గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదివారం నెక్లెస్ రోడ్డులోని సంజీవయ్య పార్కువద్ద తెలంగాణ 10కె రన్ రన్ ఫర్ ఆర్గన్ డోనేషన్ 3వ ఎడిషన్ ఉత్సాహభరితంగా జరిగింది. మోహన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్లోబల్ ఈవెంట్స్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్స్,బ్యాంక్ ఆఫ్ ఇండియా,నిప్పాన్ ఎక్స్‌ప్రెస్ సంయుక్తంగా నిర్వహించిన 5కే,10కే విభాగాల్లో నిర్వహించిన ఈ రన్‌లో రెండు వేల మందికి పైగా రన్నర్స్, సాధారణ పౌరులు పాల్గొన్నారు. ఈ రన్‌ను బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌత్ జనరల్ మేనేజర్ మనోజ్‌కుమార్ శ్రీవాస్తవ, మోహన్ ఫౌండేషన్ సీఈఓ రఘురాంలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ విజేతలకు మెడల్స్‌ను అందజేసారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మనిషి జీవితం తర్వాత మరో జీవితాన్ని ఇవ్వగల అవయవదానం పట్ల అందరిలో అవగాహన పెరగాలన్నారు. ఇందుకోసం మోహన్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని ఈటెల అభినందించారు. అవయవ దానం ద్వారా మారిన జీవితాల కథలు ఎంతో స్ఫూర్తిదాయకమని, మోహన్ ఫౌండేషన్ ఇదే దిశగా నిరంతరం కృషి చేస్తుందని మోహన్ ఫౌండేషన్ సీఈఓ రఘురాం అన్నారు. అలాగే మ్యాక్స్ ప్రోటీన్, డా.రెడ్డీస్, మేఘవి వెల్నెస్ స్పా,బాడీ ఆర్మరైట్ ,బెన్‌ఫిక్,జోఆర్మీ,వాక్‌ఫిట్ , హైఫైవ్, ట్రైబ్.జర్మటీన్ హాస్పిటల్స్, విఎస్ఎం ఎంటర్‌టైన్‌మెంట్స్, డెకథ్లాన్ సికింద్రాబాద్, తాజ్‌హోటల్స్, స్నాప్ వెల్డ్, మూవ్ మెంటిజం,కార్నిటోస్,అక్షయకల్ప,అంపుల్ రీచ్,ప్లాషిఫై.ఆల్కలైన్, వర్క్ఇండియా, గ్రీన్ మాటర్ తదితర సంస్థలు భాగస్వాములుగా వ్యవహరించాయి.

సంజీవయ్య పార్కు వద్ద రన్‌ఫర్ ఆర్గన్ డోనేషన్ ర్యాలీ దృశ్యం

ప్లాట్ల యజమానులకు న్యాయం చేయండి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 3, ప్రభాతవార్త : చట్టబద్ధమైన యాజమాన్యం ఉన్న జీహెచ్ఎంసీ అనుమతుల నిరాకరణ, వేదింపులు, భూ అక్రమాలు జరుగుతున్నాయని భాగ్యనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్లాట్ల యజమానులు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం వివేకానంద్‌నగర్ కాలనీ ఆనుకుని ఉన్న సర్వేనెంబర్ 1007లోని 1400 చట్టబద్ధమైన ప్లాట్ల యజమానులు తమకు న్యాయం చేయాలంటూ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. భాగ్యనగర్ కోఆపరేటివ్ సొసైటీ దాదాపు 3 దశాబ్దాల క్రితం సర్వే నంబర్ 1007లో 167 ఎకరాలను కొనుగోలు చేసి అందులో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు ప్రొఫెసనల్స్, వ్యాపారవేత్తలతో కలిసి 1400 మంది సభ్యులకు ప్లాట్లను కేటాయించటం జరిగింది. అయితే కోర్టు పర్యవేక్షణలో పలు సేల్ డీడీల ద్వారా రిజిస్ట్రేషన్లు, చట్టబద్ధంగా పూర్తి చేసుకున్నారు. అందులో ప్లాట్లతో పాటు విద్యుత్ కనెక్షన్లు ఉన్నప్పటికీ ప్లాట్ల యజమానులకు నిత్యం వేదింపులు తప్పటం లేదని జీహెచ్ఎంసీ నుంచి భవన నిర్మాణాకలు అనుమతులు నిరాకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ కార్పొరేటర్ ప్రయోజనాలతో ఉన్న కొంతమంది నకిలీ పత్రాలతో తప్పుడు యాజమాన్య హక్కులను చూపిస్తూ తమను వేదింపులకు గురిచేస్తున్నారన్నారు. వెంటనే అధికారులు తమ సమస్యలను దృష్టిలో ఉంచుకుని 30 ఏళ్లకు పైగా ఎదురుచూస్తున్న ప్లాట్ల యజమానులకు ఇళ్లు కట్టుకునే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రతిఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 3, ప్రభాతవార్త: ఆరోగ్యం పట్ల ప్రజలు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని గాయిత్రినగర్‌లో రాక్ గార్డెన్ పార్క్‌లో పార్థివ్ లంగ్‌కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆమె పాల్గొన్నారు. దాదాపు 250 మంది వరకు స్థానికులు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎండీ నాగరాజు, డాక్టర్ రాధ, డాక్టర్ మౌనికా, గాయిత్రినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణారావు, మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి, జితేందర్, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గాయిత్రినగర్‌లో ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.

తోట సంక్షేమ సంఘం నేతకు పరామర్శ

యూసుఫ్‌గూడ, ఆగస్టు 03, ప్రభాతవార్త : మోతీనగర్ ప్రాంతంలోని అవంతినగర్ తోట సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గం శాసనసభ్యులు మాదవరం కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ నంద్యాల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రారెడ్డి, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్, కార్పొరేటర్ మహేందర్‌లు వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీహెచ్ సత్యనారాయణ, సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, చిన్న అబ్బులుతో పాటు వివిధ పార్టీల నాయకులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు వివిధ కాలనీల, బస్తీల అధ్యక్షులు విజయలక్ష్మి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంటాన్ని పరామర్శించారు.

వైద్యపరీక్షలు నిర్వహించుకుంటున్న స్థానికులు

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

దుండిగల్, ఆగస్టు 3 ప్రభాతవార్త: దుండిగల్ పురపాలిక పరిధి దుండిగల్ డబుల్‌బెడూరూమ్ ఇండ్ల సముదాయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ కావలి గణేష్, ఆకుల ప్రేమ్‌పటేల్ ఆధ్వర్యంలో మెడ్‌విజన్ వైద్యశాల సౌజన్యంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యశిబిరంలో ఇసిజి, రక్త, దంత తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 500కు పైగా స్థానికులు వైద్యశిబిరాన్ని వినియోగించుకున్నారు. కావలి గణేష్ మాట్లాడుతూ పేదప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుకూడదనే ఉద్దేశ్యంతో ఇటువంటి ఉచిత వైద్యశిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. సహకరించిన మెడివిజన్ వైద్యశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజి ఎంపిపి చిన్నంగి వెంకటేష్‌ముదిరాజ్, మున్సిపల్ అధ్యక్షులు నవీన్‌రెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్‌రెడ్డి, శ్రీశైలంముదిరాజ్, గోపాల్‌యాదవ్, శ్రీనివాస్, నరేందర్‌ముదిరాజ్, అజయ్, సాయి, యశ్వంత్, నవీన్‌గౌడ్, స్థానికులు పాల్గొన్నారు.

తెలంగాణ రతనాలు పుస్తకావిష్కరణ

నాంపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త : దేవులపల్లి ప్రభాకరరావు రచించిన గాంధీవనం. చెప్పుకోదగ్గ మనుషులు, పాతికేళ్లి ఇత్యాదులు ఆయన ప్రతిభాపాటవాలను వ్యక్తపరిచే గొప్ప రచనలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, ఐఎఎస్ విశ్రాంత అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. శ్రీకృష్ణదేవరాయ భాషానిలయంలోని రావిచెట్టు రంగారావు కళావేదికలో ప్రముఖ రచయిత, కాలమిస్టు, అనువాదకుడు, తెలంగాణ అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు దేవులపల్లి ప్రభాకరరావు రచించిన తెలంగాణ రతనాలు గ్రంథాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి ఆదివారం ఉదయం ఆవిష్కరించి ఆయనకు ఘననివాళులర్పించారు. 89మంది తెలంగాణ ప్రముఖుల జీవిత చరిత్రకు సంబంధించిన వ్యాసాలను భాషానిలయం గౌరవాధ్యక్షుడు టి.ఉదయవర్లు తెలుగు భాషానిలయం తరఫున సంఘీకరించగా ఉపాధ్యక్షుడు కె.చంద్రప్రకాశరావు నేతృత్వంలో భాషానిలయం ఈ గ్రంథాన్ని ప్రచురించింది. అనంతరం రమణాచారి కె.చంద్రప్రకాశరావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాషా నిలయం గౌరవాధ్యక్షుడు టి.ఉదయవర్లు, సభ్యులు జి.నరసింహమూర్తి, కె.జగదీశ్వర్‌రావు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో మళ్లీ మనమే గెలవాలి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

యూసుఫ్‌గూడ, ఆగస్టు 3, ప్రభాతవార్త : ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసుఫ్‌గూడ డివిజన్‌కు చెందిన బూతు స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశానికి హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు సర్గీయ మాగంటి గోపానాథ్ సతీమణి మాగంటి సునీతా గోపీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోపినాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా మరోసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యకార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనతో విసిగిపోయిన అన్ని వర్గాలను కలుపుకుని పోవాలని సూచించారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్రసమితిని ఓడించటమేనని అందుకే ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ హోంమంత్రి మహ్మూద్ అలీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, దాసోజు శ్రావణ్, అబ్దుల్ సోహెల్, యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, వెంగళ్‌రావునగర్ కార్పొరేటర్ దేదిప్య విజయ్‌కుమార్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్‌తో పాటు పెద్దఎత్తున నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

ఇంజినీరింగ్ సీట్ల కేటాయింపులో అవకతవకలు అరికట్టాలి

హైదరాబాద్ ఆగస్టు 3 ప్రభాతవార్త: ఇంజినీరింగ్ సీట్ల కేటాయిం పులో జరిగిన అవకతవక లను తక్షణం అరికట్టాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. 2025-26 సంవత్సరానికి కి చేపట్టిన సీట్ల కేటాయింపులో.. రిజర్వేషన్ల వారీగా పారదర్శకత లోపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం విద్యానగర్ లో నిరసన ప్రద ర్శన చేపట్టి మాట్లాడారు. ఇంజినీరింగ్ కన్వీనర్ కోటా సీట్లలో అమ్మాయిల స్థానంలో అబ్బాయిలకు సీట్లు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఓపెన్ కేటగిరి విధానంలోనూ ఇదేతరహాలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో విద్యా శాఖకు మంత్రి లేకపోవడంతో సంబంధిత వ్యవస్థ గందరగోళంగా తయారైందని. ఫీజుల పెంపుపై అధికారులకు ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తుపై లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళ నలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థి నేతలు చంద్రశేఖర్ గౌడ్, ప్రవీణ్, రాహుల్, వినయ్, అర్జున్, సురేందర్, ప్రభు, జగదీశ్ పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

లింగోజిగూడ డివిజన్ సమగ్రాభివృద్ధికి కృషి : కార్పొరేటర్

సైదాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త: లింగోజిగూడ డివిజన్ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని న్యూ శివపురి కాలనీలో రూ.47 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, రూ.15లక్షలతో యుజిడి ఆధునికీకరణ పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. సిఎం రోడ్డు విస్తరణకు ప్రజలందరు సహకరించాలని కార్పొరేటర్ కోరారు. రాజకీయాలకు అతీతంగా డివిజన్‌లోని అన్ని కాలనీలు, బస్తీలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ శివపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రాజేష్‌గౌడ్, సురేష్ రాజు, మధుసూధన్‌చారి, వెంకటేశ్వర్లు, నరేష్ కుమార్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం ధర్మకర్త విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు కందికంటి శ్రీధర్‌గౌడ్, పి.శ్రీధర్‌గౌడ్, ప్రవీణ్‌రెడ్డి, కరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

24న పాతబస్తీలో మొహర్రం ఊరేగింపు: సయ్యద్ దిల్దార్ హుస్సేన్ అబేది

చార్మినార్, ఆగష్టు 3 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో ఆగస్టు నెల 24వ తేదీన మొహర్రం చివరి ఆదివారం సందంగా ఊరేగింపు నిర్వహించనున్నా మని దిల్దార్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు మౌలానా సయ్యద్ దిల్దార్ హుస్సేన్ అబేది తెలిపారు. ఆమన్‌నగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడ ఆగష్టు నెల 24వ తేదీన ఊరేగింపు జరుగుతుందని,ఆదివారం ఉదయం 10 గంటలకు యాకుత్‌పుర నుంచి ఊరేగింపు ప్రారంభమై పలు ప్రాంతాలు మీదుగా కొనసాగిన అనంతరం అసుర్‌ఖానా హజ్రత్ ఖయామ్ ఆమన్‌నగర్ కట్ట వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా డాక్టర్ సయ్యద్ నిసార్ హుస్సేన్ హైదర్ అకా సాహిబ్ ఖిబ్లాతో పాటు పలు ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరవుతున్నారని ఆయన తెలియజేశారు. ఊరేగింపులో వేలాది మంది పాల్గొంటున్నారని దిల్దార్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు మౌలానా సయ్యద్ దిల్దార్ అబేది తెలిపారు. విలేకర్ల సమావేశంలో అంజుమన్ గుల్షన్ అధ్యక్షులు మీర్ హాది అలీతో పాటు పలువురు పాల్గొన్నారు.

అలరించిన శివభక్త మార్కండేయ నృత్యరూపకం

రవీంద్రభారతి, ఆగస్టు 3 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ నృత్యకిన్నెర 42వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, నృత్యకిన్నెర సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రఖ్యాత నాట్యగురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార, హంస అవార్డు గ్రహీత డా. మద్దాళి ఉషాగాయత్రి శిష్యబృందంచే ప్రదర్శింపబడిన శివభక్త మార్కండేయ కూచిపూడి నృత్యరూపకం ఆధ్యాత్మిక శోభను వెదజల్లుతు ప్రేక్షకులను భక్తిమార్గంలో పయనింపజేసింది. శ్రావణమాస పర్వదినోత్సవాల ప్రధాన్యతను కలబోసి ప్రదర్శింపబడిన ఈ కూచిపూడి నృత్యరూపకంలో ప్రధాన పాత్రలో కళాకారులు ఆశ్రిత శివుడుగా, వాసవి చౌదరి పార్వతి, చరిశ్య మార్కండేయ, మాధవి ముకుంద, వాణి భవాని మారుద్వతి, రమ్యవేణి యమున, శ్వాతి చిత్రగుప్త, శ్రద్ధ నారదముని, సుప్రియ అప్సరసగా, శోభన, లాస్యప్రియలు మార్కండేయ స్నేహితులుగా, ఇందుప్రియ, ఆధిత్యలు యమకింకరులు అద్భుతంగా నటించడగా, నాట్యకారిణులుగా లక్ష్మి, కాశ్వి, దీక్షిత, భవాని, లలితశ్రీ, ఆశ్రిత, నిత్యలు తమ నాట్యంతో అలరించారు. గురు పశుమర్తి శేషుబాబు నట్టువాంగం-గాత్రం; వెంపటి శర్మ గాత్రం; శ్రీధరాచార్య మృదంగం; కె.అనిల్‌కుమార్ వయోలిన్; వెంకటేష్ వేణువులతో అద్భుత వాద్యసహకారం అందించి శివభక్త మార్కండేయ కూచిపూడి నృత్యరూపకాన్ని మరింత రక్తికట్టించి ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య శుభాశీస్సులు, ప్రశంసలు అందుకున్నారు.

శివభక్త మార్కండేయ కూచిపూడి నృత్యరూపకంలో ఒక దృశ్యం

పలువురికి దళిత రత్న అవార్డుల ప్రదానం

కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్టు 3, ప్రభాతవార్త : యూనియన్ బ్యాంక్ హైదర్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ ఎర్పుల శ్రవణ్ కుమార్, ఐసిఐసిఐ బ్యాంకు హౌసింగ్ ఫైనాన్స్ ఇన్చార్జి బేగరి నర్సింహాలకు తెలంగాణ రాష

స్నేహితుల దినోత్సవంలో మున్సిపల్ మాజీచైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్

ఘనంగా స్నేహితుల దినోత్సవం

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త : అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని ధర్మవీర యోగ శిక్షణ కేంద్రం వద్ద వేడుకలను శిక్షకురాలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా సాధకులతో వారి చిన్న నాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. అనంతరం పాఠలు, నృత్యాల పోటీలు ఏర్పాటుచేసి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. చిన్ననాటి స్నేహితులను జీవితంలో మరిచిపోలేమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మరవిందర్, వాల సుప్రజ నవీన్‌రావు, బోజు రమాదేవిరవిందర్, యోగా సాధకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో...

ఆదివారం అంతర్జాతీయ స్నేహితులదినోత్సవాన్ని హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1987-1988వ విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు అంతాకలిసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు చదువుకునే సమయంలో చేసిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 15 సంవత్సరాల నుండి ప్రతీ ఏటా ఎవరు ఎక్కడ ఉన్నా స్నేహితుల దినోత్సవం రోజున కలుసుకుంటామని అంటున్నారు. కార్యక్రమంలో కమర్షియల్ టాక్స్ జాయింట్ కమిషనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, హుస్నాబాద్ మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేందర్, ఏఎంసి మాజీ డైరెక్టర్ ఆయిత శ్రీధర్, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

బిసిల రాజ్యాధికారం సాధించే వరకు విశ్రమించేదే లేదు

జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

చిన్నకోడూరు, ఆగస్టు 3, ప్రభాతవార్త : బిసిల రాజ్యాధికారం సాధించే వరకు విశ్రమించేదేలేదని మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర అన్నారు. చిన్నకోడూరులో ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు గంగపుత్ర అధ్యక్షతన జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీల చైతన్యం రాజ్యాధికారమే లక్ష్యంగా గత ఏప్రిల్ 15న హైరాబాద్‌లో పురుడుపోసుకున్న మన ఆలోచన సాధన సమితి బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయికి తీసుకెళ్లడమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. బీసీ వర్గాలతోపాటు మేధావి వర్గాల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పూస రవి, దువ్వల శ్రీకాంత్, గుడిసె లక్ష్మణ్, పంపరి కనకయ్య, బీసీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నాచగిరిలో నేటి నుంచి పవిత్రోత్సవాలు

నాచగిరిలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు

వర్గల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త): మండల పరిధిలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి క్షేత్రంలో ఈనెల 4వ తేదీ నుండి 7వ తేదీ వరకు పవిత్రోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్, కార్యనిర్వహణాధికారి విజయరామారావు తెలిపారు. 4వ తేదీ సోమవారం సాయంత్రం 6.30 గంటలకు విశ్వక్సేన ఆరాధన, స్వస్తి పుణ్యాహవాచనము, రక్షాబంధనము, మృత్యంగ్రహణము, అంకురార్పణ, నీరాజనము, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వితరణ, 5వ తేదీ మంగళవారం ఉదయం 8.30 గంటలకు యాగశాల ప్రవేశం, మూర్తి కుంభస్థాపన అగ్నిప్రతిష్ట, పవిత్ర ఏకాదశి మంగళవారము అధివాసము, అధివాస హోమములు, పూర్ణాహుతి, పవిత్రారోహనం, నివేదన, సాయంత్రం 6.30 గంటలకు మూలమంత్ర హవణములు, జితంతా స్తోత్ర పారాయణము, పూర్ణాహుతి నివేదన, 6వ తేదీ బుధవారం ఉదయం 8.30 గంటలకు మూలమంత్ర హవణములు, జితంతాస్తోత్ర పారాయణము, పూర్ణాహుతి, 7వ తేదీ గురువారం ఉదయం 8.30 గంటలకు మూలమంత్ర హవణములు, పాయశ్చిత్త హోమము, త్రయోదశి గురువారం మహాపూర్ణాహుతి, పవిత్ర అవరోహణము, మూర్తికుంభ ప్రోక్షణ, నివేదన, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. స్వామివారికి నిర్వహించే విశేష పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఇదిలా వుండగా శ్రావణమాసం సందర్భంగా ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

వాలీబాల్ టోర్నీని ప్రారంభించిన శ్యామ్‌రావు

రామచంద్రాపురం, జులై 3, ప్రభాతవార్త: పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లోని బి మ్యాక్ సౌబర్ కాలనీలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్‌ను డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ వర్స శ్యామ్‌రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్‌రావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయని, 2 రోజుల పాటు జరుగనున్న టొర్నమెంట్‌లో క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడలు ఆడాలని సూచించారు. టొర్నమెంట్ విజేత జట్టుకు స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15న బహుమతులు అందచేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శివ నారాయణ, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కాలనీ డైరెక్టర్‌లు రవీంద్ర, ఏడుకొండలు, కాలనీ వాసులు, క్రీడాకారులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ వర్స శ్యామ్‌రావు

కాంగ్రెస్ నాయకుల మాటలకు భయపడేవారు లేరు

బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి

మాట్లాడుతున్న సంపత్‌రెడ్డి

సిద్దిపేట రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త : సిద్దిపేటలో కాంగ్రెస్ నాయకులు అర్థం, పర్థం లేకుండా నోటికి వచ్చినట్లు వ్యాఖ్యాలు చేస్తున్నారని..అలాంటి పిచ్చి మాటలు పిట్టబెదరింపులకు భయపడడానికి బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సిద్దంగా లేరని ఆ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి గుడ్లు పీకుతామని..నాయకులు నాలుక చీరుతామని మాట్లాడుతున్నారని....రాష్ట్రంలో ఏమైనా రాక్షస పాలన సాగుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల పిట్ట బెదరింపులను ఎదుర్కొవడానికి బిఆర్ఎస్ శ్రేణులు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు. బిఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గత ప్రభుత్వం 6 లక్షల 40 వేల రేషన్‌కార్డులు ఇచ్చిందని చెబుతూరని పేర్కొన్నారు. పేదల కోసం బిఆర్ఎస్ సర్కారు సిద్దిపేటలో 22 వందల డబుల్‌బెడ్ రూంలు కట్టించి పేదలకు కేటాయించిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డబ్బులు ఇవ్వనిదే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాలేరని సాక్షలతో సహా బయటపెడుతామన్నారు. సిద్దిపేటలోని అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేసిన చేస్తున్న ఘతన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావుకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ము,ధైర్యం ఉంటే సిద్దిపేటలో నిలిచిపోయిన అభివృద్ధి పనులకు నిధులు తీసుకరావాలని సవాల్ విసిరారు. పిచ్చి పిచ్చి వ్యాఖ్యలుచేస్తే సమయం వచ్చినప్పుడు ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు మోహీజ్, హైమాద్, సందీప్, సాయిప్రేమ్, పొన్నమల్ల రాములు. నరేష్, చాంద్, సతీష్, దరిపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ ఆలయం లో పూజలు చేస్తున్న భక్తులు

భక్తులతో కిటకిటలాడిన శ్రీనల్ల పోచమ్మ ఆలయం

కౌడిపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త: జిల్లాలోని రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి గ్రామ శివారులోగల శ్రీనల్ల పోచమ్మ ఆలయం ఆదివారం రోజున భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ఉదయం నుండే భక్తులు సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారికి వడి బియ్యము, నూతన వస్త్రాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంచార్జీ ఈ వో రంగారావు, ఆలయ కమిటీ సభ్యులు, సూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు.

రోడ్డు ప్రమాదంతో బతుకు చిన్నాభిన్నం

దీనస్థితిలో కుటుంబం..ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు...

చిన్నశంకరంపేట, ఆగస్టు 3,ప్రభాతవార్త: ఒక్క క్షణంలో ప్రమాదానికి గురైన పేద యువకుడు... కడు పేదరికంతో కూలిపనులు చేసుకుంటనే వారికి పూట గడిచేది. అలాంటిది రోడ్డు ప్రమాదం వల్ల కుటుంబం వీదిన పడటంతో దిక్కుతోచని స్థితిలో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. చిన్నశంకరంపేట మండల పరిధి భాజాపూర్ తండాకు చెదిన రమేష (23) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కాగ గత సంవత్సరం సోనియాను వివాహం చేసుకున్నాడు. ఉన్న కొద్దిపాటిలో కుటుంబాన్ని నడుపుతూ జీవనం సాగిస్తున్న రమేష్‌కు రోడ్డు ప్రమాదం రూపంలో వారికి పెద్ద కష్టంవచ్చి పడింది. భార్య సోనియా ఐదునెలల గర్భిణికావడంతో గత గురువారం ద్విచక్ర వాహనంపై స్నేహితులతో కలిసి మెదక్ పట్టణానికి మందుల కోసం వెళ్తున్నాడు. భాజాపూర్ గ్రామ శివారు వద్ద ఉన్న డంపింగ్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న ట్రాలి ఆటో అకస్మాత్తుగా ఆపడంతో ద్విచక్రవాహనం వేగంగా వెళ్లి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రమేష్ కుడికాలు చిద్రం కావడంతో మిత్రులు, బంధువుల సహకారంతో మెడ్చల్‌లోని మెడినోవా ప్రవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా రమేష్‌ను పరిశీలించిన వైద్యులు కుడికాలు నరాలు, ఎముకలు పూర్తిగా ధ్వంసమయ్యాయని, కాలును తొలగించకపోతే ప్రాణానికే ప్రమాదం అని తెలపడంతో శనివారం రమేష్ కుడికాలును పూర్తిగా తొలగించారు. రెక్కాడితే కాని డొక్కాడని స్థితిలో ఉన్న కుటుంబం వారిది. భర్త కాలు పూర్తిగా తిసేయడంతో గర్భిణి అయిన భార్య సోనియా బాధ వర్ణనాతీతం. ఆసుపత్రి నుండి వచ్చిన తరువాత తాను ఏం పని చేయలని, పుట్ట బోయే బిడ్డ, భర్త ఆలనా,పాలనా ఎవరూ చూస్తారని ఆమె రోదిస్తుడంతో, ఆమెను ఓదార్చడం ఎవరి వల్లా కావడంలేదు. ఆర్థికంగా లేనందున ప్రభుత్వం సహాయం చేయాలని, దాతలు సహకరించాలని రమేష్ భార్య కోరుతుంది.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కొడంగల్, అగష్టు 3ప్రభాతవార్త : రక్తదానం ప్రాణదానంతో సమానమని కోడంగల్ మున్సిఫ్ కోర్టు ప్రధమశ్రేణి న్యాయమూర్తి బి.శ్రీరామ్ అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా యువసేన అద్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం అంటే జల్సాలు చేయకుండా సేవాభావంతో ఇలాంటి రక్తదాన శిబిరం చేయడం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవీంద్రయాదవ్ మాట్లాడుతూ యువసేన బృందం గత 10 సంవత్సరాలుగా ఈ రక్తదాన శిబిరం నిర్వహిస్తుందన్నారు. సీఐ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చదువుపై మరింత ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో యువసేన బృంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో బాలిక మృతి

జోగిపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త: పాముకాటుకు బాలిక మృతిచెందన సంఘటన జోగిపేటలో ఆదివారంనాడు రాత్రి చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జోగిపేటకు చెందిన పిట్ల శ్రీనివాస్ కూతురు నవ్యశ్రీ(11) సాయంత్రం ఇంట్లోని సోఫా సెట్‌లో కూర్చుని టివి చూస్తుంది. ఇంతలోనే సోఫాసెట్ కింద ఉన్న పాము బాలికను కాటువేసింది. దీంతో ఆ బాలికను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. కాగా ఆసుపత్రిలో అవసరమైన చికిత్సచేసి సంగారెడ్డికి తరలించినట్లు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సౌజన్య తెలిపారు. కాగా సంగారెడ్డి ఆసుపత్రికి తీసువెళ్లే వరకు బాలిక మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

బోరును ప్రారంభిస్తున్న నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్

జగన్నాథరావు కాలనీలో నూతన బోరు ప్రారంభం

నర్సాపూర్ ఆగస్టు 3, ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని ఒకటవ వార్డు జగన్నాథ రావు కాలనీలో నూతనంగా వేసిన బోర్ ను ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. నర్సాపూర్ మున్సిపల్ పరిధి లోని ఒకటో వార్డు జగన్నాథరావు కాలనీలో నీటి కోసం ఆ కాలనీవాసులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ మేరకు ఎట్టకేలకు ఈ కాలనీలో గౌరమ్మ శంకర్ల ఇంటి వద్ద నూతనంగా బోర్ వెయ్యడం జరిగింది. నూతనంగా వేసిన బోరును మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ప్రారంభించారు. దీంతో జగన్నాథ రావు కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు అహ్మద్, భాస్కర్ ,లఖన్, నాగభూషణం, మహమ్మద్‌అలీ, ఫైజాన్ ,మహమ్మద్, సైఫ్ అలీ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమవుతున్న ఆలయ భూములు కాపాడాలి

పూడూరు, ఆగష్టు 3, ప్రభాతవార్త : అన్యాక్రాంతమవుతున్న దేవాలయాల భూములను పరిరక్షించాలని వికారాబాద్‌జిల్లా భారతీయ జనతాపార్టీ అధికార ప్రతినిధి రవీందర్, కార్యవర్గ సభ్యులు కన్నయ్యెల్ల రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు పూడూరు మండల పరిధిలోని చెన్‌గోముల్ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్‌గోముల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 48లో ఉన్న 13.20 ఎకరాల విస్తీర్ణపు భూమి వేణుగోపాలస్వామి దేవాలయానికి చెందినదని, ఇట్టిభూమిని మహ్మద్ ఆసిఫ్ అనేవ్యక్తి దౌర్జన్యంగా కబ్జాచేస్తున్నాడని ఆరోపించారు. 1969 లో కరీముల్లాఖాన్ తండ్రి హాజీఖాన్ అనేవ్యక్తి ఇట్టిభూమిని కౌలు చేశేవాడని, 1996-97లో అదేవ్యక్తి పట్టాదారుగా మారి, 2002-03లో అంజమ్మ భర్త మాణిక్యరెడ్డికి 3.20 ఎకరాలు, సురేందర్‌రెడ్డి తండ్రి మణిక్యరెడ్డికి 3.20 ఎకరాలు, నరేందర్‌రెడ్డి తండ్రి మాణిక్యరెడ్డికి 6.21ఎకరాల విక్రయించారని వివరించారు. ఎండోమెంట్‌కు చెందిన భూములకు ఓఆర్సీ ఇచ్చి పట్టాలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆరోపించారు. అదేసమయంలో పైన పేర్కొన్న వ్యక్తులు కూడా ఇతరులకు ఇట్టి భూమిని విక్రయించిన విషయం తెలుసుకున్న గ్రామస్తులు 2019లో దేవాలయానికి చెందిన భూవివాదంపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయడంతో డాక్యుమెంట్లను క్యాన్సల్ చేసి ఎండోమెంట్‌కు చెందిన భూమిగా అధికారులు గుర్తించినట్లు వివరించారు. ఈ వ్యవహారం కోర్టుపరిధిలో ఉండగా ఈ మధ్యకాలంలో ఆసీఫ్‌అనే మరోవ్యక్తి కొత్తగావచ్చి ఇట్టిభూమి తమదేనని దౌర్జన్యంచేస్తూ కబ్జాచేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 311,312లో ఉన్న 4.30 ఎకరాల సంజీవస్వామి దేవాలయానికి చెందిన భూమి ప్రైవేట్ వ్యక్తుల కబ్జాలో ఉందని ఇట్టిభూమినికూడా కాపాడాలని వారు కోరారు. రియల్‌ఎస్టేట్ ప్రభావంతో కబ్జాకోర్లు, అధికారులు కుమ్మక్కై దేవుని భూములనే మింగేస్తుంటే చూస్తూ ఊరుకునే పరిస్థితిలేదని హెచ్చరించారు. పైన పేర్కొన్న దేవాలయాల భూములకు సంబంధించిన డాక్యుమెంట్లు తమవద్ద ఉన్నాయని ఇట్టి భూములపై ప్రభుత్వ యంత్రాంగం తగిన చొరవ చూపి కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మనోహర్‌గౌడ్, నాయకులు మల్లేశం, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం :

కడ్తాల్, ఆగస్టు 3 ప్రభాతవార్త : మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డిలతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు కేక్ మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అన్నాడు ఓ సినీ కవి.. స్నేహం కట్టే గొప్ప ఏదీ లేదన్నారు. ఆపదొస్తే నేనున్నానని భరోసా ఇచ్చేది కష్టమొస్తే నీకేమీ కాదని భుజం తట్టేది ఎవరూ లేనప్పుడు అండగా నిలిచేది స్నేహితుడని అందుకే స్నేహం చాలా గొప్పదని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి రమేష్ నాయక్, మంగళపల్లి నరసింహ, పోతుగళ్ల మహేష్, సిద్ది గారి సురేష్, సిద్ది వెంకటేష్ పాల్గొన్నారు.

నర్సాపూర్ పట్టణంలో కోతుల బెడద

నడిచి వెళ్లేవారిపై దాడులు

భయాందోళనలు వ్యక్తం చేస్తున్న ప్రజలు



నర్సాపూర్ పట్టణంలో సంచరిస్తున్న కోతుల సమూహం దృశ్యం

నర్సాపూర్ ఆగస్టు 3, ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలో రోజురోజుకు కోతుల బెడద అధికమవుతుంది. నడుచుకుంటూ వెళ్లే వ్యక్తులపై దాడులు చేస్తూ గాయాల పాలుచేస్తున్నాయి. దీంతో ప్రజలు కోతుల నుండి ఎప్పుడు ఏమి చేస్తాయోనని భయాందోళనలు చెందుతున్నారు. శనివారం నర్సాపూర్‌లోని నల్ల పోచమ్మ గుడి వద్ద నుండి ఎంఈఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ రూప నడుచుకుంటూ వెళుతోంది. అదే సమయంలో కోతులు ఆమెపై దాడి చేసి గాయపర్చాయి. చేయికి పెద్ద గాయం కావడంతో సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స చేసి హైదరాబాద్‌లోని నారాయణ గూడ హాస్పిటల్‌కి రిఫర్ చేశారు. అక్కడికి వెళితే సమయం అయిపోయిందని నల్లకుంట ఫీవర్ ఆసుపత్రికి తరలించినట్లు బాధితురాలు తెలిపారు. ఈ ఆసుపత్రిలో కరిచిన చోట ఇంజక్షన్లు ఇచ్చి స్టిచెస్ కోసం మళ్లీ వారు ఉస్మానియా ఆసుపత్రికి తరలించి ఏడు కుట్లు వేశారని ఆమె తెలిపారు. కోతులు దాడి చేయడంతో పెద్ద గాయాలు కాగా ఇంత వ్యయ ప్రయాస కావలసి వచ్చిందని బాధితురాలు రూప ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్, వార్డు అధికారులు, మాజీ కౌన్సిలర్లు పుర ప్రముఖులు స్పందించి నర్సాపూర్ పట్టణ ప్రజలను కోతుల బెడద నుండి విముక్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. గతంలోనూ కోతుల దాడులతో ప్రజలు నరకయాత్ర అనుభవించారు. చిన్నా పెద్దా అని తేడా లేకుండా నడుచుకుంటూవెళుతున్నవారిపై దాడులు చేస్తూ గాయాల పాలుచేస్తున్నాయి. గతంలో కోతుల దాడిలో మృతిచెందిన సంఘటనలున్నాయి. నర్సాపూర్ లో కోతుల బెడద ప్రజలందరూ భయాందోళన చెందుతున్నారు. ఈ మేరకు అధికారులు కోతులు నివారణ చర్యలు తీసుకొని పట్టణ ప్రజలను కోతుల భారీ నుండి రక్షి ంచాలని విజ్ఞప్తి

కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంలో విపరీత జాప్యం !

ఎదురుచూపుల్లో ఆశావహులు..

శామీర్‌పేట, ఆగస్టు 3, ప్రభాతవార్త: శామీర్‌పేట ఉమ్మడిమండలంలో కొత్తగా ఏర్పడిన అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపాల్టీలకు, అదేవిధంగా తూంకుంట మున్సిపాల్టీకి కూడ నూతన కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం నాయకుల పేర్లు తీసుకుని మూడు నెలలు గడుస్తున్నా నియామకంలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వాపోతున్నారు. అయితే మున్సిపాల్టీల కాంగ్రెస్ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న పార్టీ ఆశావహులు, పార్టీ శ్రేణులు అధ్యక్ష నియామకం కోసం ఎదరుచూస్తున్నారు. మూడు నెలల క్రితం గత ఏప్రిల్ 27న తూంకుంట మున్సిపాల్టీలోని మొగుళ్ల వెంకట్‌రెడ్డి పంక్షణ్‌హాల్‌లో మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మున్సిపాల్టీలకు నూతన కాంగ్రెస్ అధ్యక్షులను నియమించటానికి ఆయా మున్సిపాల్టీల నుంచి కాంగ్రెస్ నాయకుల పేర్లను తీసుకోవటం జరిగింది. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, డిసిసి అధ్యక్షులు ఎస్. హరివర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు పాల్గొని మున్సిపాల్టీల వారీగ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష పదవుల కోసం ఆసక్తి ఉన్న వారి పేర్లు తీసుకోవటం జరిగింది. అయితే మూడు నెలలు దాటినా మున్సిపాల్టీలకు కాంగ్రెస్ అధ్యక్ష పదవులను భర్తీచేయటంలో మాత్రం పార్టీ నాయకత్వం తీవ్ర జాప్యం చేస్తుండటంతో పలువురు కాంగ్రెస్ నాయకులు ఆశావహులు, పార్టీ శ్రేణులు సైతం అధ్యక్ష పదవికి నియామకాల కోసం వేచి చూస్తున్నారు. ఇప్పటివరకు మాత్రం శామీర్‌పేట మండలానికి కాంగ్రెస్ అధ్యక్షులుగా వై.శంకర్‌గౌడ్, మూడుచింతలపల్లి మండలానికి కాంగ్రెస్ అధ్యక్షులుగా బి.నర్సింలుయాదవ్ (మేడ్చల్ ఎఎంసి చైర్మన్), తూంకుంట మున్సిపాల్టీకి కాంగ్రెస్ అధ్యక్షులుగా బి.జైపాల్‌రెడ్డి (జిల్లా ఆర్టీఏ మెంబర్) కొనసాగుతూ వస్తున్నారు. అయితే మేడ్చల్ నియోజకవర్గంలో అన్ని మండలాల ప్రాంతాలు మున్సిపాల్టీలుగా మారటంతో ఇక మున్సిపాల్టీల పేరుతో అధ్యక్ష పదవిలను భర్తీచేయటానికి పేర్లను ప్రతిపాదనలను పార్టీ నాయకులు శ్రేణుల నుంచి తీసుకున్నారు. అయితే మూడు నెలల కిందట శామీర్‌పేట మండలంలోని అలియాబాద్‌ను, మూడుచింతలపల్లి మండలంను కొత్త మున్సిపాల్టీలుగా ప్రభుత్వం ఏర్పాటుచేయటం జరిగింది. దీంతో ఇక మండలాలు కాకుండా పాత, కొత్త మున్సిపాల్టీలకు కాంగ్రెస్ అధ్యక్షులను నియమించటానికి పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోవటంతో ఆసక్తి ఉన్న నాయకుల నుంచి అధ్యక్ష పదవి కోసం ధరఖాస్తులు, బయోడేటాలను స్వీకరించటం జరిగిన విషయం తెలిసిందే. అయితే మేడ్చల్ నియోజకవర్గంలో మాత్రం కొత్త మున్సిపాల్టీలుగా అలియాబాద్, మూడుచింతలపల్లి, మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్‌లను ప్రభుత్వం ప్రకటించి గ్రామపంచాయతీల కార్యాలయాల్లోనే కొత్త మున్సిపాల్టీల కార్యాలయాలను ఏర్పాటు చేసి కమిషనర్లు నియమితులై పరిపాలన కొనసాగిస్తున్నారు. మేడ్చల్ నియోజకవ్గరంలోనూ, జిల్లాలోనూ గ్రామపంచాయతీ వ్యవస్థ అంటూ లేకుండా పోయి కనుమరుగుకావటం, గ్రామపంచాయతీలు అన్ని కూడ కొన్ని మున్సిపాల్టీల్లో విలీనం కావటం, మరో మూడు కొత్త మున్సిపాల్టీలు ఏర్పాటు కావటంతో గ్రామపంచాయతీలన్ని కనుమరు అయినవి. ఇక త్వరలోనే అదే విధంగా ఐదు మండలాల మండల పరిషత్‌లు, ఒక జిల్లా పరిషత్ కార్యాలయం కూడ కనుమరుగుకాబోతున్నాయని చెప్పవచ్చు. గ్రామాలు అన్ని కూడ పురపాలకసంఘాల పరిధిలో పరిపాలన కొనసాగుతుండటంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో మున్సిపాల్టీలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి భలే డిమాండ్ ఏర్పడి నాయకులు భారీ

రైతువేదికలో పోలీసుల వ్యవహార శైలిని జీర్ణించుకోలేకపోతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు!

హత్నూర ఆగస్టు 3, ప్రభాతవార్త : హత్నూరలో శనివారం జరిగిన రేషన్ కార్డులు, షాది ముబారక్, కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీలో జరిగిన తోపులాటలో, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరును ఆ పార్టీ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నామా, ప్రతిపక్షంలో ఉన్నామా అని అనుమానాన్ని కలిగించే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని వారు మదనపడుతున్నట్లు తెలిసింది. హత్నూరలోని రైతువేదికలో శనివారం ఏర్పాటు చేసిన రేషన్కార్డులు, షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు పూనుకోగా, కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అడ్డుకోవడంతో ఇరు పార్టీల నాయకులు కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగిన విషయం తెలిసిందే. తోపులాట సందర్భంగా పోలీసులు కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను బలవంతంగా రైతువేదిక నుంచి బయటికి పంపించి వేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ సమావేశానికి వెళ్లకుండా రైతువేదిక తలుపులు మూసివేసి పోలీసులు అడ్డుగా నిల్చున్నారు. అదే సమయంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు సమావేశం జరుగుతున్న హాల్లో ఉండడం విశేషం. అధికార పార్టీకి చెందిన తమను సమావేశం హాలులో నుంచి బలవంతంగా బయటికి పంపించి వేయడంతోపాటు తిరిగి లోపలికి వెళ్లనీయకపోవడం, సమావేశంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉండేందుకు వీలు కల్పించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేయడానికి సమయం ఇవ్వకపోవడంతోపాటు సమావేశం జరిగే హాల్లోకి అనుమతించకపోవడం, కార్యకర్త నాయకులను బయటకు బలవంతంగా పంపిచడంలో పోలీసులు వ్యహరించిన తీరును కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జీర్ణించుకో లేకపోతున్నారు. తాము అధికార పక్షంలో ఉన్నామా, ప్రతిపక్షంలో ఉన్నామా అనుమానాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

పోలీసులతీరు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు న్యాయం చేయలేకపోతారని వారు ఆవేదనను జిల్లా ముఖ్య నాయకులతో వ్యక్తం చేసినట్లు సమాచారం. శనివారం జరిగిన వ్యవహార మొత్తాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికి మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డిలకు వివరించడంతో వారు హుటాహుటిన దౌల్తాబాద్కు చేరుకొని జరిగిన విషయాలను తెలుసుకున్నారు. అనంతరం వారు హత్నూర పోలీస్స్టేషన్కు వెళ్లి, స్టేషన్లోఉన్న పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్రావుకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును, ఆయనకు వివరించి, తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

హత్నూర ఎస్ఐకి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

పోలీస్స్టేషన్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల పరస్పర ఫిర్యాదులు

హత్నూర ఆగస్టు 3 ప్రభాతవార్త: మండల కేంద్రంలో శనివారం జరిగిన రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా జరిగిన పరస్పర వాదోపోవాదనలు, తోపులాటలకు సంబంధించి జరిగిన గొడవను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీల నాయకులు హత్నూర పోలీస్ స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. రేషన్ కార్డుల పంపిణీలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన నాయకులు కార్యకర్తలు మధ్య గొడవ జరిగిన సంగతి తెలిసిందే.

హత్నూరలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హత్నూర, ఆగస్టు 3, ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. నల్లోల్ల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం ద్వారా 59 ఉపకులాలకు సమ న్యాయం జరిగిందన్నారు. ఈనెల 13న నిర్వహించ తలపెట్టిన 'చలో హైదరాబాద్ వికలాంగుల చేయూత పెన్షన్ల మహాగర్జన' బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నల్లోల్ల మొగులయ్య, మచ్చర్ల సాయిలు,నల్లోల్ల ప్రవీణ్ కుమార్, నల్లోల్ల పెంటయ్య, నరేందర్, పండుగ బాలకిషన్, వలిగారి లక్షి మ్మనారి, ఆశనోల్ల దుర్గాదాస్, నల్లోల్ల ప్రభు, కొండగళ్ల మల్లేష్, బక్కోల్ల నర్సింహులు,చిలిపి చెట్టి ఎల్లయ్య ,నల్లోల్ల దశరథ్, పొట్లగల్ల నాగేష్, విజయ్, రాజలింగం, పసుల నారాయణ పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు

బోనాల కార్యక్రమంలో పాల్గొన్న భూపాల్రెడ్డి తదితరులు

రామచంద్రాపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త: పటాన్చెరు నియోజకవర్గం భారతీనగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని పోచమ్మ, ఎల్లమ్మ తల్లులకు బోనాల ఉత్సవాలు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి మాజీ ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపాల్రెడ్డి, పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్రెడ్డి, భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూఆదర్శ్రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, మాజీ జడ్పీటిసి సభ్యులు శ్రీకాంత్గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రశాంతంగా సాగేలా ఆలయ కమిటీ బాధ్యులు నరసింహ, విజయ్గౌడ్, సతీష్, సామ్యూల్, వినయ్కుమార్, శ్రీకాంత్, నరేష్ సహకరించారు. కార్యక్రమంలో నాయకులు జగన్నాథ్రెడ్డి, విష్ణువర్ధన్రెడ్డి, మహేందర్రెడ్డి, వెంకట్రెడ్డి, మహేష్, జానీ, బిఆర్ఎస్ మహిళా సర్కిల్ అధ్యక్షురాలు రాణ యాదవ్, శ్రీలత పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

యూరియా కోసం ఎదురు చూస్తున్న రైతులు

కొల్చారం, ఆగస్టు 3 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం కొల్చారం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో యూరియా రావడంతో రైతులు క్యూలో నిలబడి టోకెన్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా కోసం రైతుల రోజుల తరబడి ఎదురుచూస్తున్న పరిష్కారానికి దారి దొరకడం లేదన్నారు. ప్రభుత్వాలు ఫర్టిలైజర్ షాపుల వద్ద బారులు తీరుతున్న రాష్ట్ర ప్రభుత్వం వైపు యూరియా కొరత లేదని చెప్తున్నా ఇక్కడ యూరియా దొరకడం లేదని రైతులు వాపోతున్నారు యూరియా కోసం ఫర్టిలైజర్ షాపుల వద్ద బారులు తీరిన పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

ఎస్ఐని సన్మానించిన బిజెపి నేత

కొల్చారం, ఆగస్టు 3 (ప్రభాతవార్త): మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన అహ్మద్ మొహిద్దీన్ ను కొల్చారం మండల బిజెపి మండల అధ్యక్షులు హరీష్, సంగమేశ్వర్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఎస్ఐని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్, సంగమేశ్వర్ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో పోలీసులు ముందుంటారని అలాంటి పోలీసులకు మేము అండగా ఉంటూ శాంతి భద్రత పరిరక్షణలో సహాయ సహకారాలు అందిస్తామమన్నారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు యాదగిరి,బిజెపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఎస్సైని సన్మానిస్తున్న బిజెపి నాయకులు

దేవతల విగ్రహాల ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మాజీ మంత్రి

జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: పట్టణంలోని వెంకట రమణ కాలనీలో నిర్వహించిన శ్రీ పోచమ్మ, శ్రీబాలమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించేలా కరుణించాలని అమ్మవార్లను వేడుకున్నట్లు వివరించారు.కార్యక్రమంలో ఎంఎసి డైరెక్టర్ వంశీ రాజ్, కాంగ్రెస్ నాయకులు సిద్దన్నపాటిల్, వీరారెడ్డి, నరసింహారెడ్డి, సంతోష్, రాకేష్, మూర్జల్, శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్ శాంసన్, గౌసోద్దిన్, జమీల్, ఆలయ కమిటి బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న నరోత్తం

జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆదివారం కనులపండువగా సాగిన శ్రీపోచమ్మ, శ్రీబాలమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏర్పుల నరోత్తం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ప్రశాంతంగా అష్ట ఐశ్వర్యాలతో తులతూగేలా కరుణించాలని అమ్మవార్లను వేడుకున్నట్లు నరోత్తం వివరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, వెంకట్, శికారి గోపాల్, చెంగల్ జైపాల్, నర్సింహారెడ్డి, శికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

కొండపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని కుకునూరుపల్లి ఎంఈఒ బచ్చలి సత్తయ్య అన్నారు. శనివారం కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన సయ్యద్ తప్రీజ్ అర్థిక సహాయంతో గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 120 మంది విద్యార్థులకు షూ, టై, బెల్టులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇవో బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఒకే మాదిరి గా ఉండాలనే ఆలోచనతో టై, షూ, బెల్టులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం దాత సయ్యద్ తప్రీన్ మాట్లాడుతూ విద్యా ర్థులు బాగా చదువుకుని గ్రామానికి మంచిపేరు తెవాలన్నారు. కార్యక్రమం లో పాఠశాలల ఉపాధ్యాయులు హెచ్ఎం సిహెచ్ రవి, శివకుమార్, అంజయ్య, రవీందర్, అరుణ, అనిల్, కనకయ్య, రామకృష్ణరెడ్డి, మాధురి, సిఆర్పి సంతోష్, ఎఎపిసి చైర్ పర్సన్ రేణుక, గ్రామ యువకులు నవీన్, సాయి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మంద ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

కొండపాక, ఆగస్టు 2, ప్రభాతవార్త : మంద భూమవ్వ లక్ష్మారెడ్డి ఫౌండేషన్ అధ్వర్వంలో అడపిల్లల పెళ్లిల్లు చేసిన కుటుంబాలకు శనివారం ఆర్థిక సహాయం అందించారు. మండల పరిధిలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంద భూమవ్వ లక్ష్మారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మంద భాస్కర్రెడ్డి అధ్యక్షతన పౌండేషన్ మూడవ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మూడు సంవత్సరాల నుండి అడపిల్లల పెళ్లిళ్లు చేసిన 11 కుటుంబాలకు రూ॥ 5116లను ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల పాఠశాలల్లో చదివి మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెడల్తోపాటు ప్రోత్సహక బహుమతిని. ఇటివల్ల కాలంలో చనిపోయిన వ్యక్తుల 3 కుటుంబాల సభ్యులకు రూ॥ 5116 విలువ గల చెక్కులను అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు మంద శ్రీనివాస్రెడ్డి, మాజీ ఎంపి టిసిలు యాదగిరి, కొత్తగొల్ల మల్లేశం, మంతూరి రాములు, మంద ప్రభాకర్ రెడ్డి, మంద రవీందర్రెడ్డి, హెచ్ఎం శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే వాసవీ క్లబ్ లక్ష్యం

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 3, ప్రభాతవార్త : సిద్దిపేట వాసవీక్లబ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట గ్రామానికి చెందిన నూతన వధువు వివాహా నిమిత్తం కాచం యాదగిరి ఆర్థిక సహాయంతో ఆదివారం పుస్తెలు, మెట్టెలు, చీర అందజేశారు. ఈ సందర్భంగా వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేట్ నేతి వేణుకుమార్ మాట్లాడుతూ పేదలకు సేవ చేయడమే వాసవీక్లబ్ల్ ధ్యేయమని భవిష్యత్లో పేదల కోసం మరిన్ని సేవ కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మురంశెట్టి కుమార్, చిగుళ్లపల్లి సత్యనారాయణ, ధనలక్ష్మీ, బెజగాం రమేష్, మర్యాల వీరేశం, ఉప్పల రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రామయంపేటలో ఘనంగా స్నేహితుల దినోత్సవం

రామాయంపేట, ఆగస్టు 3,ప్రభాతవార్త: ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా రామయంపేట పట్టణంలోని శ్రీకర ఫంక్షన్ హాల్ లో 1987 పదవ తరగతి బ్యాచ్ స్నేహితులు సమావేశమై ఉత్సవాలు జరుపుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా పదవ తరగతి 1987 బ్యాచ్ కు చెందిన స్నేహితులు దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారి సాధన బాధాకాల ్ను చర్చించుకున్నారు.. ఈ సందర్భంగా నిజాంపేట మండలం మిషన్ భగీరథ తిని నక్క బిక్షపతి మాట్లాడుతూ స్నేహితుల దినోత్సవం సందర్భంగా పదవ తరగతి బ్యాచ్ స్నేహితుల్లు కలవడం జరిగిందన్నారు... భవిష్యత్తులో బీద వర్గాల వారికి సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1987 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన డి. జి .శ్రీనివాస శర్మ. సకల0 గంగాధర్ గుప్తా.శీలం మల్లారెడ్డి, చ్వ్వాద్ర మహేందర్ రెడ్డి, కొండంగారీ రమేష్,ఎనిశెట్టి శ్రీనివాస్, బల్ల యాదగిరి, నవాత్ శ్రీనివాస్, నక్క రమేష్ చారి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

చిన్నశంకరంపేట, ఆగస్టు 3,ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో వృద్దుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిది గవ్వలపల్లి చౌరస్తాల ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం... గవ్వలపల్లి పంచాయతీ పరిధి ఆగ్రహారం గ్రామానికి చెందిన శంకరయ్య ద్విచక్రవాహనంపై మదూర్ నుండి గవ్వలపల్లి చౌరస్తాకు వెళ్తున్నాడు. మెదక్ నుండి చెగుంట వైపునకు వెళ్తున్న జంగరాయి గ్రామానికి చెందిన యువకులు శంకరయ్య వాహనాన్ని బలంగా ఢీ కోట్టారు. ఈ ప్రమాదంలో శంకరయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు భాగ్యనగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కాగా శంకరయ్య కుడికాలు నరం తెగిపోయిందని, సోమవారం వైద్యులు శస్త్రచికిత్స చేయనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

మతపరమైన రిజర్వేషన్లతో బిసిలకు అన్యాయం

బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్బాబు

మాట్లాడుతున్న శంకర్బాబు

హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 3, ప్రభాతవార్త: మతపరమైన రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్బాబు అన్నారు. ఆదివార రోజున పట్టణంలోని హనుమాన్నగర్లో 13వ బూత్ అధ్యక్షులు వరికోలు నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని గొప్పలు చెబుతుందని కానీ వారి రిజర్వేషన్ల వెనుక బీసీలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి, అభివృద్ధికి సంబందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఇందిరమ్మ పేరుతో ఇస్తున్న ఇండ్లకు మోడీ ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వార 2లక్షల 50వేల ఇండ్లు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం దానిని బయటకు రానివ్వడం లేదన్నారు. కార్యక్రమంలో బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి వీరాచారి, పట్టణ ఉపాధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శులు రాంప్రసాద్, రాజేందర్, లక్ష్మయ్య, సాయిరాం, వరియోగుల అనంతస్వామి, సంతోష్, శ్రీనివాస్, నారాయణ, ఉన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియోషన్ నూతన కార్యవర్గం

హుస్నాబాద్టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త : హుస్నాబాద్ డివిజన్ ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియోషన్ ఎన్నికలు ఆదివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించారు. ఈ ఎన్నికలో డివిజన్ నూతన గౌరవ సలహాదారులుగా తాడూరి సురేష్, గూళ్ల రవికుమార్లను ఎన్నుకోగా నూతన డివిజన్ అధ్యక్షులుగా ముక్కెర రాజుయాదవ్, ఉపా ధ్యక్షులుగా శ్రీనివాస్యాదవ్, ప్రధానకార్యదర్శిగా బైరగోని రాము, కోశాధి కారిగా కొడముంజ రాజ్కుమార్, ప్రధాన కార్యదర్శిగా బోయిని సంపత్, ప్రచార కార్యదర్శిగా పచ్చిమట్ల శ్రీకాంత్లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటో గ్రాఫర్లతో పాటు సంఘం సభ్యులు ఉన్నారు.



అసోసియోషన్ నూతన పాలకవర్గం

అల్లాదుర్గంలో రోడ్లు అధ్వానం..పట్టించుకోని అధికారులు

అల్లాదుర్గం, ఆగస్టు 3, ప్రభాతవార్త: మండల కేంద్రమైన అల్లాదుర్గంకు వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉంది. గుంతలమయంగా మారిన రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరంగా మారినా పట్టించుకునేవారే కరువయ్యారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పట్టణంలోని బస్టాండ్ నుంచి అల్లాదుర్గం మెట్టుగడ్డ 161 జాతీయ రహదారి వరకు గల 1 కిలో మీటరు మేర రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. చిన్న వర్షం కురిసినా గుంతల్లో వర్షపునీరు చేరుకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అల్లాదుర్గం మండల కేంద్రం, సబ్ డివిజన్ కావడంతో ఆయా గ్రామాల ప్రజలు నిత్యం పెద్ద సంఖ్యలో రావాల్సి ఉంటుంది. అల్లాదుర్గంలో ప్రసిద్ధిగాంచిన రేణుకఎల్లమ్మ, వీరభద్రేశ్వర, బేతాళ స్వామి, వెంకటేశ్వరస్వామి తదితర దేవాలయాలు ఉన్నాయి. ఆలయాలను దర్శించుకునేందుకు మండల ప్రజలతోపాటు ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఆయా మండలాల నుంచి భక్తులు వస్తుంటారు. గ్రామానికి వచ్చిన భక్తులు రోడ్డు దుస్థితిని చూసి ఔరా ఇది సబ్ డివిజన్ కేంద్రమా, ఇది మండల కేంద్రమా అంటూ నోరెళ్ల బెట్టుకుంటున్నారు. అధ్వానంగా మారి రోడ్డు గుండానే నిత్యం పాలకులు, అధికారులు ప్రయాణం చేస్తూ ఉన్నా మరమ్మతులు చేయాలన్న ఆలోచన రాకపోవడం విస్మయాన్ని కల్గొస్తోంది.

అల్లాదుర్గంలో గుంతల మయంగా మారి బిటి రోడ్డు

సంబంధిత అధికారులు, పాలకులు ఇప్పటికైనా స్పందించి అధ్వానంగా మారిన రోడ్డుకు మరమ్మతులు చేయించాలని అల్లాదుర్గం ప్రజలతో పాటు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



ఎస్ఐని సన్మానిస్తున్న మాజీ ఎంపిపి, బహుజన్ జాగృతి నాయకులు

కొల్చారం ఎస్ఐకి సన్మానం

కొల్చారం, ఆగస్టు 3(ప్రభాతవార్త): కొల్చారం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అహ్మద్ మోహిద్దీన్ను మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, బహుజన జాగృతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యోహాన్ కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న క్రైమ్పై దృష్టి పెట్టి శాంతిని నెలకొల్పాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి అత్యవసర సమయంలోనైనా ప్రజలు సంప్రదించవచ్చన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కార దిశగా ముందుకు నడుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలంగాణ వాణి మెదక్ జిల్లా కార్యదర్శి జయరాజ్,బాలరాజ్ ఉన్నారు.

సిర్గాపూర్ ఎస్ఐకి...

ఎస్ఐ మహేష్కుమార్ను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నేతలు

సిర్గాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త: సిర్గాపూర్ పోలీసు ఠాణా ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మహేష్కుమర్ను ఆదివారం బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించారు. మండలం ప్రశాంతంగా ఉండేందుకు తమ వంతుగా సహకరిస్తామని జమ్ముల తండా మాజీ సర్పంచ్ దివ్యభారతి చరణ్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంజీవరావు, సిర్గాపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు రాజ్కుమార్, సంగం మాజీ సర్పంచ్ రవికుమార్రావు, సిర్గాపూర్ బిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సర్సాగౌడ్, రవీందర్రెడ్డి, యూత్ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పండరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మైకోడ్లో గ్రామ సుభిక్షానికి హోమాలు

మనూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త: గ్రామం సుభిక్షాన్ని కాంకిస్తూ వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. గ్రామ సుభిక్షాన్ని కోరుకుంటూ ప్రతి మాసం మొదటి ఆదివారం హోమాలు, పూజా కార్యక్రమాలు ఆనవాయితీగా నిర్వహిస్తూ వస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రామంలోని ఆలయంలో యజ్ఞాలు, పూజలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ(అన్నదానం) నిర్వహించిన గ్రామానికి చెందిన ఎల్లోయి అనిల్ దంపతులు హోమాల్లో పాల్గొని ఆర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి బాధ్యులు, పాల్గొన్నారు.

వంట సామాగ్రి అందజేత

నారాయణఖేడ్, ఆగస్టు 3, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లా కొడిమ్యాల వాస్తవ్యులు సామల మునిస్వామి మల్లేశ్వరిల కుమారుడు నారాయణఖేడ్ పట్టణంలో వైద్య విభాగంలో ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న సామల శ్రీనివాస్ సునీత పుణ్య దంపతుల కూతురు రిషిక, కొడుకు మునిశ్వర్లు నారాయణఖేడ్ పట్టణంలోని అత్యంత మహిమాన్వికమైన బ్రహ్మ సూత్ర శివ లింగ శ్రీభక్త మార్కండేయ ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి కావలసిన వంట సామాగ్రిని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు వారు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భాగంగా వంటసామగ్రి అందించిన శ్రీనివాస్, సునీత దంపతులకు వారి కుటుంబ సభ్యులకి శ్రీ చంద్రమోళీశ్వర కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఇదేవిధంగా భక్తులు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించి ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.

విశ్వశాంతికై మహా పాదయాత్ర

సదాశివపేట, ఆగస్టు 3(ప్రభాతవార్త): దేశం బాగుండాలని వీరభద్రుడిని తలుచుకుంటూ ఆదివారం మహా పాదయాత్ర ప్రారంభించారు. పటాన్చెరు లోని ఉమామహేశ్వర దేవాలయం నుండి ప్రారంభమైన ఈ మహా పాదయాత్రలో సుమారు 1500 మంది పాల్గొంటున్నారని నిర్వ